18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 23 ఆగస్టు 2024 పేజీలు : 12

## జల్‌పల్లి అందాలు...జర దేకో మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):జల్ పల్లి మున్సి పాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలతో, డ్రైనేజీ మురుగునీటితో దర్శనమిస్తున్నాయి.ఆ చెత్త, డ్రైనేజీ నీటిలో పందుల గుంపులను చూసిన జల్ పల్లి ప్రాంత ప్రజలు జల్ పల్లి అందాలు జర దేకో మున్సిపల్ కమిషనర్ అని నవ్వుకుంటున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో వారాల తరబడి రోడ్లపై చెత్త పేరుకుపోయి అందులో పందులు స్వైరవిహారం చేస్తున్నాయంటున్నారు. వాటి వలన అనేక రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని మున్సిపల్ కమిషనర్ కి తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. వాటితో పాటు వీధుల్లో డ్రైనేజీ మురుగు నీరు పారడం అందులో పందులు ఉండడం దోమల వృద్ధికి కారణం అవుతూ, డెంగ్యూ మలేరియా లాంటి రోగాలకు గురవుతున్నామని శ్రీరామ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.శ్రీరామ కాలనీలోని గల సమస్యలపై ఎందుకంత నిర్లక్ష్యమని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి శ్రీరామ కాలనీలో గల చెత్తను,డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు ప్రజలు.

# రైతు రుణమాఫీలో కొర్రీలు, కోతలెందుకు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టామని, బీఆర్‌ఎస్ అంటే భారత రైతు సమితి అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రులు పి.సబితాఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మాజీ మండలి చైర్మెన్ స్వామిగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూరి రాజు, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్‌ఎస్ నాయకులు కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికి చేవెళ్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రైతులనుద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తూ .... రైతులందరికి రుణమాఫీ అయ్యే వరకు బీఆర్‌ఎస్ పార్టీ పోరాటం ఆపేదిలేదని, సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతాకం పెడుతానని, రుణం తీసుకునే వారుంటే బ్యాంకులకు వెళ్లి తీసుకొండి అని సోనియాగాంధీ మీద ఒట్టు వేసి చెప్పి ఇప్పుడు మాట తప్పడం ఏమిటని ప్రశ్నించారు. డిసెంబర్‌లో 49వేల కోట్ల రుణమాఫీ అన్నాడని, జనవరిలో 40వేల కోట్లకు తెచ్చి రూ.9వేల కోట్లు ఎగొట్టాడని, జూలైలో రూ.31వేల కోట్లు చేస్తానని మరో రూ.9కోట్లు రైతులకు పంగనామం పెట్టాడని మండిపడ్డారు. తీర రూ.17వేల కోట్లు మాఫీ చేశామని చెప్పుకుంటున్నారన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాత్రం రూ.7వేల500 కోట్లు మాఫీ చేశామని చెప్తుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7శాతం కూడా రుణమాఫీ జరగలేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఆగస్టు 15న రైతులందరికి రుణమాఫీ చేస్తానని అన్ని దేవుళ్ల మీద ఒట్టు వేశారన్నారు. దేవుళ్లతో పాటు దైవద్రోహం చేసిన దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు. మిగతా 2లో



- ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయాల్సిందే
- 100శాతం రుణమాఫీ అయ్యిందని రుజువు చేస్తే రాజీనామా చేస్తా
- ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లపై పోరాటం చేస్తాం
- చేవెళ్లలో ఇది ఆరంభం మాత్రమే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతులను నట్టేటా ముంచిన రేవంత్ సర్కార్
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- రైతు ద్రోహి కాంగ్రెస్ : మాజీ మంత్రి మహమూద్ అలీ
- షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలి

★పంచాయతీ కార్యదర్శి సురేష్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ఃప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించే చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని బొట్యానాయక్ తాండలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీవకోటికి కావాల్సిన ప్రాణాయువు ఆక్సిజన్ చెట్లు అందిస్తాయి కాబట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, స్థానిక నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పీరంపల్లిలో కేసులు పూర్తిగా తగ్గేంత వరకు హెల్త్ క్యాంపు కొనసాగుతుంది

- ప్రజలు చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే అనారోగ్యానికి గురికాకుండా ఉండొచ్చు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పల్వాన్ కుమార్
- పీరంపల్లి గ్రామాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఆగస్టు 22)ఃపీరంపల్లిలో కేసులు పూర్తిగా తగ్గేంత వరకు హెల్త్ క్యాంపు కొనసాగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ తెలిపారు.పీరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును గురువారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత మూడు రోజులుగా గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో 38 మందికి ప్రాథమిక చికిత్సలు చేయడం జరిగిందని, వారిలో 11 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇద్దరినీ వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి రేఫర్ చేయడం జరిగిందన్నారు.గ్రామంలో కేసులు పూర్తిగా తగ్గేంతవరకు హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ కూడా చిన్న చిన్న జాగ్రత్తలు పాటించినట్లయితే అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, రోడ్లపై బహిరంగంగా లభించే చిరుతిళ్లు తినరాదని, తినే ఆహార పదార్థాల పైన మూతలు పెట్టి ఉంచాలని, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని తెలిపారు. భోజనానికి ముందు మరియు మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు ఎవరు అధైర్య పడకుండా ఏమాత్రం అనారోగ్యంగా అనిపించినా వెంటనే గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు లో చూపించుకోవాలని తెలియజేశారు. హెల్త్ క్యాంపులో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే జిల్లా ఆసుపత్రికి తరలించడానికి 108 సేవలను వినియోగించుకోవాలని పిహెచ్‌సి వైద్యాధికారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

# రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనా చారీ
- ఆంక్షలు లేకుండా రుణ మాఫీ చేయాలి
- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- రుణమాఫీపై తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ దర్నా





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : రైతులకు రుణ మాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారీ అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు షాద్‌నగర్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆద్వర్యంలో దర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దర్నా కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూధనచారీ పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యేతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులను రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని ఆయన అన్నారు. రుణ మాఫీ అయ్యిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా పూర్తి కాలేదని ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారని అన్నారు. దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని, రుణమాఫీ కాకపోవడంతో వారు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే డిసెంబర్ 9లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, మరోసారి ఆగస్టు 15లోపు వేస్తానని రైతులను చెప్పి నేటికి రుణమాఫీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రైతుల సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఆయన అన్నారు. నేడు కాంగ్రెస్ తొమ్మిది నెలల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అదోగతిపాలు చేసిందని విమర్శించారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా లక్ష రెండు వేల కోట్ల రూపాయలతో రైతుబంధు, రైతుభీమా వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా కొంతమంది కాంగ్రెస్ నేతలు తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని, తాను కూడా రైతు రుణం తీసుకున్నానని, అది మాఫీ అయినట్లు చెప్పడం ఎంత వరకు సమంజసమని అన్నారు. తాను అసలు రుణమే తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. తాను కొనుగోలు చేసినప్పుడు కారుపై రుణం తీసుకున్నానని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తనకు వచ్చిన వేతనం ద్వారా అప్పు చెల్లించినట్లు తెలిపారు. ఇష్టానుసారంగా అబద్దాలు మాట్లాడడం కాంగ్రెస్ నేతలకు తగదని హితవు పలికారు.

ఇదిలావుండగా రైతురుణ మాఫీ పూర్తిస్థాయిలో చేయకపోవడంతో ఎంతో మంది రైతులు బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతూ ఎంతో ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రుణమాఫీ విషయంలో ఆంక్షలు విధిస్తూ, కొర్రీలు పెడుతున్నారని, సాంకేతిక కారణాల వల్ల రుణాల మాఫీ కావడం లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. గత కేసీఆర్ పాలనలో రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం జరిగిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనను ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ది కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు నారాయణ రెడ్డి, ఈట గణేష్, రవీందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మశ్చేందర్, శేరిబాయి మల్లేష్, రాజ్యలక్ష్మి, ఉమాదేవి, దేవేందర్, తాండ్ర వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అడ్డు, రామకృష్ణ, ప్రతాప్‌రెడ్డి(చింటూ), కానుగు అంతయ్య, చెట్ల నర్సింలు, గుండు అశోక్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీలో కొర్రీలు, కోతలెందుకు



**మొదటిపేజీ తరువాయి...** నిండు శాసనసభలో ఓటమి ఎరగని మహిళా, చేవెళ్ల చెల్లెమ్మను అవమానించడం ఎంతవరకు సమంజసమన్నారు. రూ.2లక్షల రుణమాఫీ జరిగిందనే మాటల్లో నిజం ఉంటే మీ సొంత ఊరిలోని రైతుల వద్దకు వెళ్లి అడుగుదామని సవాల్ విసిరారు. 100శాతం రుణమాఫీ జరిగిందని రైతులు చెప్పితే అక్కడే నా రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటానని తెలిపారు. చేవెళ్ల రైతులు రుణమాఫీ విషయంలో అధికారుల దగ్గరకు వెళ్లకుండా ఓట్లేపిచ్చిన కాంగ్రెస్ లీడర్లను గళ్ల పట్టి రుణమాపీ ఏమైందని నిలదీయాలన్నారు. రైతులు 9నెలల వడ్డి కట్టాలని బ్యాంక్ అధికారులు అంటున్నారని, రైతులెందుకు వడ్డి కడుతారని, అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన రేవంత్‌రెడ్డి రూ.2లక్షలు బ్యాంక్ ఖాతాలో జామ చేస్తే వడ్డి కడుతామని రైతులు బ్యాంక్ అధికారులకు చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 72లక్షల మంది రైతులకు వర్షకాలం మొదలు కాగానే రైతుబంధు డబ్బులు బ్యాంక్ ఖాతాలో జామ అయ్యేవని, ఇప్పుడేమో బ్యాంక్ అధికారుల నుంచి అప్పు ఏమైందని ఫోన్లు వస్తున్నాయని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏం తీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారో ప్రజలకు చెప్పాలన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఎమ్మెల్యేను నిలదీయాలని సూచించారు. ఆరు గ్యారంటి పథకాలు, ఎస్సీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్, యువత డిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం ఆపేదిలేదని, ఇది ఆరంభం మాత్రమేనని తెలిపారు. రైతు రుణమాఫీని తెలుసుకునేందుకు సీఎం స్వంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు.

రైతులను నట్టేటా ముంచిన రేవంత్ సర్కార్

-మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం గత 8నెలల పాలనలో రైతులను నట్టేటా ముంచిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. 2లక్షల8వేల మంది రైతులు అప్పులు తీసుకుంటే 75వేల మంది రైతులకు మాత్రమే మాఫీ అయ్యిందని, మాపీ కానీ రైతులు బ్యాంకుల చుట్టు, వ్యవసాయాధికారుల చుట్టు తిరుగుతున్నారన్నారు. రైతులను నట్టేటా ముంచిన రేవంత్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేసిన కేసీఆర్, రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డికి పోలిక ఎక్కడ అన్నారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్‌ను చూస్తే భయం వేస్తుందని అందుకే కేసీఆర్‌ను తిట్టేదాక పొద్దే పోదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టామంటే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సూర్యచంద్రులు ఉన్నంత కాలం, తెలంగాణ అనే పేరు ఉన్నంత వరకు కేసీఆర్ పేరు ఉంటుందన్నారు. మిషన్ భగీరథ నీళ్లలో, రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లలో కేసీఆర్ కనిపిస్తారని తెలిపారు. ఎక్కడ తిరిగితే అక్కడ రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్టు వేశాడని కానీ చేవెళ్ల వెంకటేశ్వర స్వామి బలవంతుడని తెలిసి ఇక్కడ ఒట్టు వేయాలేదన్నాడు. ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేవరకు బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రిని వదిలిపెట్టాదన్నారు.

రైతు ద్రోహి కాంగ్రెస్

-మాజీ మంత్రి మహముద్ అలీ

కాంగ్రెస్ దొంగ పార్టీ అని, రైతులను ద్రోహం చేసిన పార్టీ మాజీ మంత్రి మహముద్ అలీ అన్నారు. తెలంగాణను అభివృద్ది చేసింది కేసీఆర్ అని, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. హైదరాబాద్ మహానగరం అమెరికాను తలపిస్తుందంటే కారణం కేసీఆర్, కేటీఆర్ అని తెలిపారు. ఇండియాలోనే బెస్ట్ లీడర్ అని కొనియాడారు. రైతుల కష్టాలు తెలిసిన రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రేవంత్ ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వామని, అబద్దాలు చెప్పి పబ్బాం గడుపుతుందన్నారు. రైతులను మోసం చేస్తే సహించేది లేదన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు.

షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన రైతు నిరసన దీక్షకు షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో 300కార్లతో ర్యాలీ నిర్వహించి కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం అవినాష్‌రెడ్డి కేటీఆర్‌ను శాలువాతో సత్కారించారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు నాగేందర్‌గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్వప్న, నియోజకవర్గం మాజీ అధ్యక్షులు దేశమల్ల ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ కొంపల్లి అనంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, నాయకులు మంగలి యాదగిరి, శ్రీధర్‌రెడ్డి, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, చందు, నర్సింలు, నరేందర్‌రెడ్డి, విఘ్నేశ్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, రాంప్రసాద్, మహేందర్, దండు సత్తి, అబ్దుల్ ఘని, శేరి రాజు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

★ఆలయకమిటి చైర్మన్ మొక్తాల బాలమణి వెంకటయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 22): ఆమనగల్లు పట్టణసమీపంలోని సురసముద్రం చెరువుకట్టపై ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటి చైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు, ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, ఎస్ఐ వెంకటేష్,, మాజీ జడ్పిటిసి కండే హరిప్రసాద్, నాయకులు తల్లోజు వెంకటయ్య, మొక్తాల అంజయ్య, తట్టేపల్లి వెంకటయ్య, ఎర్రవోలు రాజు, ఎర్రవోలు శ్రీను కెకె, ఎర్రవోలు మహేష్, బొల్లు శివ, గంజి వెంకటయ్య, యాట మల్లేష్, మొక్తాల చిన్నా వెంకటయ్య, బోల్లు రమేష్, ఎం. మహేష్, మద్దురి శ్రీశైలం, మద్దురి నరేష్, ఊరటి వెంకటయ్య, మొక్తాల సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో భాగంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న వాణిజ్య సముదాయాల్లో తనిఖీలు



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న షాపు యజమానికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు.

మేడిపల్లి, మేజర్‌న్యూస్(ఆగస్ట్ 22):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వివిధ వాణిజ్య సముదాయాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్నారన్న సమాచారంతో గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు ఆదేశాల మేరకు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బాలమురళి తమ సిబ్బందితో నగర పాలక సంస్థలో పలు వాణిజ్య సముదాయాల్లో ఆకస్మికంగా తనికీలను నిర్వహించారు. ఈ తనికీల్లో కొన్ని వానిజ్య సముదాయాల యజమానులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడుతున్నట్లు తమ తనికీల్లో గ్రహించిన అదికారులు వారికి దాదాపు నాలుగువేల రూపాయల వరకు జరిమాన విధిచడం జరిగిందని, నగరపాలక సంస్థ పరిధిలో గల వాణిధ్య సముదాయాల యజమానులందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ఉన్న నిషేదాన్ని గుర్తించి సహకరించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని నిషేదించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరూ.. సహకరించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. సింగిల్ యూజ్ప్లాస్టిక్ ఉపమోగంచే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి ఆకస్మిక తనికీలను క్రమంతప్పకుండా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దివ్యాంగ విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

● **వికారాబాద్ జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి క్రిష్ణ వేణి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూ్ స(ఆగస్టు22 ):వికారాబాద్‌జిల్లాలోని దివ్యాంగుల విద్యార్థుల కొరకు 2024 -25 విద్యా సంవత్స రంలో ప్రీ మెట్రిస్ స్కాలర్షిప్, పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగంగా నేషనల్ స్కాలర్షిప్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఫ్రెష్, రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి క్రిష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క నేషనల్ స్కాలర్షిప్ పథకం పథకం 2024 -25లో భాగంగా ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ కొరకు డిపార్ట్మెంట్ ఆన్ లైన్ పోర్టల్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. 9, 10వ తరగతి చదువుతున్న వారు మెట్రిక్ స్కాలర్షిప్ కు అర్హులన్నారు. పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న వారు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ కు అర్హులన్నారు.



అదేవిధంగా 3. టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ కొరకు డిగ్రీ, పీజీ, డిప్లమో) చదువుతున్న వారు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ అర్హులన్నారు. ఈ స్కాలర్షిప్ లకోసం అక్టోబర్ 31వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హులైన దివ్యాంగుల విద్యార్థులు అందరు నేషనల్ స్కాలర్షిప్ పథకాన్ని వినియోగిం చుకోవాలని ఆమె కోరారు.

# రైతు రుణమాఫీపై రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ముందు ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం బిఆర్ఎస్ నాయకుల ధర్నా



సహకార సంఘం కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు 22) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు ఎలాంటి షరత్తులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఘట్‌కేసర్ రైతు సేవా సహకారం సంఘం కార్యాలయం ముందు ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ వర్గాలు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, చిన్న చిన్న సాకులు చూపుతూ రైతు రుణమాఫీని ఎగవేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలసి రోడ్లమీదకు రావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల పార్టీ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఫీర్జాదీగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, ఉమ్మడి మండలం మాజీ జడ్పిటిసి మంద సంజీవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యులు దొంకని భిక్షపతి గౌడ్, సహకార సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, ఘట్‌కేసర్ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, బేతాల నర్సింగ్ రావు, మాజీ ఎంపిటిసిలు చిలుగూరి గోపాల్ రెడ్డి, మంకం రవి, మాజీ సర్పంచ్‌లు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, నాయకులు నీరుడి శ్రీనివాస్, కందుల నవీన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్అధికారులనిర్లక్ష్యంతో కరెంట్ కష్టాలుతప్పడంలేదు లభో దిభో మంటున్న రైతులు,వారంవారం అంతరాయం

● **అడుగుతే దాటవేయడం.** ● **మర్పల్లిటౌన్ నుండి ఫాం హౌజ్‌కు ఏలా?**



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు 22)ఎల్సీ తీసుకోవాలన్న విద్యు ్,ఏ.ఇ అనుమతి కావాలంటూ ఒక్క నిమిషం కూడా విద్యుత్ అంతరాయం జరుగ కూడదనీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అధికారులను ఆదేశించినా అధికారుల నిర్లక్ష్యంతో ఒక్కసారి వారం వారం విద్యుత్ అంతరా యం జరిగినా పట్టించు కునే వారే లేరనీ కొందరు మండల రైతులు పేర్కోంటున్నా రు.పంటల కాలం కావడం పత్తి రైతులు క్రిమి సంవహారక మందులు పిచుకారి చేద్దామన్న నీళ్ళు లేక కూలీలతో విద్యుత్ కోసం ఎదురుచూపులు చూసి ఎన్నిసార్లు విద్యుత్ అధికారులను ప్రాదేయపడ్డ ఫలితం లేక పోలేదనీ రైతులు కొందరు తెలిపారు. కొన్ని సార్లు టమాట,ఉల్లీ వంటి పంటలు సాగు చేసినప్పుడు సాగు నీరు అవసరం ఉంటుంది నారు కూలీ వారు సిద్దం చేసుకుని విద్యుత్ కోసం వేచ్చివేచి తీవ్రంగా నష్ట పోవాల్సి ఉందనీ కొందరు టమాట,ఉల్లీ రైతులు ఆవేధన చెందుతున్నారు.ఇక నాటి రైతుల గోస వర్ణనాతీతం ఇటు విద్యుత్‌లేక,అటు నీరు లేక లక్షలాది రూపాయలు పెట్టి సాగు చేసిన రైతులకు కన్నీరే మిగులు తుందనీ కొందరు రైతులు పేర్కోంటున్నారు.ప్రభుత్వం ఆదేశం విద్యుత్ అధికారులకు పట్టదా ?అనికొందరు ప్రశ్నిస్తున్నారు.మర్పల్లి టౌన్‌నుండి ఫాంహౌజ్‌కు ఎలాస్తారు? మర్పల్లి టౌన్ నుండి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ ఫా హౌజ్‌కు ఎలా విద్యుత్‌ను ఇస్తారనీ కొందరు మండల రైతులు ప్రశ్నిస్తూన్నారు.టౌన్‌కే విద్యుత్ సక్రమంగా అందక కొన్ని సార్లు టౌన్ ప్రజలు విద్యుత్ అంతరాయంతో కొంత ఇబ్బందులకు గురవుతుంటేఏకంగా విద్యుత్ అధికారులు అమ్యామ్యాలకు ఆశపడి ఏకంగా ఫాంహౌజ్‌కే విద్యుత్ విద్వడానికి అంగీకరిస్తూ పోల్స ఇవ్వడానికి ఏర్పాటు చేస్తున్నట్లు కొందరు టౌన్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.

# నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద



కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,22):మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో గురువారం 'నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామ నాయక్ చేతుల మీదుగా మొక్కలను నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గ్యామ నాయక్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరు నాటుదాం ఒక చెట్టు%ొ% అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగస్వాములై తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు.నాటిన మొక్కలను అమ్మపై చూపించే ప్రేమ లాగా.. మొక్కలను కూడా ప్రేమతో పెంచాలన్నారు. మనం నాటి పెంచే మొక్కలు భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువు అందిస్తాయి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : మండల పరిధిలోని పలు పాఠశాలల్లో టీజీ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం శామీర్ పేట మండలం వివిధ గ్రామాల్లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో టీజీ యుటిఎఫ్ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి టిజీ యుటిఎఫ్ ముందుంటుందని తెలిపారు. టీజీ యుటిఎఫ్ ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని, ఏ సమస్య అయినా తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. కాగా మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున టీజీ యుటిఎఫ్ సంఘంలో సభ్యులుగా చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల టిజీ యుటిఎఫ్ అధ్యక్షుడు పి తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి కుమార్, అదేవిధంగా జిల్లా కార్యదర్శిలు దేవిజా నాయక్, శ్రీనివాస్, సంఘం నాయకులు తిరుమల ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీ.ఎం రాష్ట్రీయబాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

● **ఎం.కృష్ణారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః వివిధ రంగాలలో ప్రతిభ చాటిన బాల బాలికలకు 2025వ, సంవత్సరంలో అందించనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ పురస్కార్ అవార్డులకు ఈ నెల 31 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం. కృష్ణా రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ, ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ కు మెడల్, సర్టిఫికేట్, ఇతర గిఫ్ట్ లు ఉంటాయని, ఈ అవార్డుల కోసం 5 నుంచి 18 ఏళ్లలో గా ఉన్నవారు అర్హులన్నారు. అభ్యర్థులు ఇన్నోవేషన్, సోషల్ సర్వీస్, ధైర్య సహసాలు, పాండిత్యం, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు వంటి సేవ రంగాలో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. ధరఖాస్తులను ఆన్ లైన్ లో (జ్టిఇట:/ƒర్చీటఛీట.జౌరి.జీః/) దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాతీయ అవార్డుల పోర్టల్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తరువాత సంభందిత ప్రతిని జిల్లా కలెక్టరేట్ లోని మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు కావస్తున్న రైతులకు ఇంకా రుణమాఫీ పూర్తిగా కాలేదని, గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని రాష్ట్ర ముఖ్యమంతి రెవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది, గెలిచిన తర్వాత మూడు దాపాలు గా రుణమాఫీ చేసినప్పటికీ, ఇంకా రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు చాలామంది ఉన్నారు. మిగతా రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని చేయకుండా కాలయాపన చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, మాజీ జడ్పీటీసీ నర్సింహ, మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నూకం శేఖర్, మాజీ సర్పంచ్‌లు గోపాల్ నాయక్, జ్యోతయ్య, ఈశ్వర్ నాయక్, రాములు, శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, యాదయ్య, నాయకులు నారోత్తం రెడ్డి, నర్సింహ, సజ్జు పాషా, శేఖర్ యాదవ్, రవి, మల్లేష్, మోహన్ రెడ్డి, మధు, బాల కుమార్ గౌడ్, రమేష్, సుధాకర్, పాండు, స్వామి గౌడ్, మల్లేష్, జంగయ్య గౌడ్, పర్వతాలు, శేఖర్ గౌడ్, ప్రశాంత్, శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పంచాయితీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా బదిలీ వచ్చిన శ్రీధర్ రెడ్డికి గురువారం స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్ధ ఫౌండర్ ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో సమస్యలు, ప్రజలకు ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముసలయ్య, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత..



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 22)ః మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి భాధ్యత అని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని గురువారం 13వ వార్డు లక్ష్మీనగర్ కాలనీలోని బటర్ ఫ్లై పార్కు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిధిగా వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో పోల్యూషన్ ఎక్కువగా ఉందని దానిని నివారించాలి అంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం భాద్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్ శ్వేతబాల్‌రెడ్డి, డి.ఈ.దివ్యజ్యోతి, ఎఈఈ. సంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : పట్టణంలోని వినాయక గంజ్ ఆవరణలో ఉన్న గణనాథుడి ఆలయంలో శ్రావణ మాస సంకష్టహర చతుర్థిని వేడుకలను మలగారి సత్యనారాయణ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయంలోని గణనాథునికి, శివుడికి మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి బండారి రమేష్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. సంకష్ట చతుర్థి అనేది ప్రతి మాసంలో కృష్ణ పక్షంలో నాలుగవ రోజు వచ్చే చవితి అని, భక్తి శ్రద్దలతో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తే అంతా శుభం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్నాడ వెంకటేశ్ గౌడ్, అభిలాష్, గోపాల్, కత్తి శేకరప్ప, డాక్టర్ రవికుమార్, గజవాడ నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, ఇప్పలపల్లి సురేష్, ప్రవీణ్, శ్రీధర్, ఓం ప్రకాష్, రాజేష్ మాలానీ, ఆయల అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మహిళా జర్నలిస్టులకు రక్షణ లేదు

★మహిళా జర్నలిస్టులపై దాడిని ఖండించిన జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):కాంగ్రెస్ పాలనలో మహిళా జర్నలిస్టులకు రక్షణ కరువైందన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్.రైతు రుణమాఫీ వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా, విజయారెడ్డిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని షర్ఫుద్దీన్ హమేద్ తీవ్రంగా ఖండించారు.విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు.ఇందిరమ్మ పాలన అని గొప్ప చెప్పుకునే రేవంత్ రెడ్డి.మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.ఇద్దరు మహిళ జర్నలిస్ట్ లు ఏం తప్పు చేశారు. కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే...కాంగ్రెస్ గుండాలు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా బురదలో నూకేసి, కొట్టి, అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ వంద శాతం చేసింది నిజమైతే, ఎందుకు భయం. నువ్వు పుట్టిన ఇంటి ముందట ఇద్దరు ఆడబిడ్డలకు అవమానం చేశావని ప్రశ్నించారు.మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని, మహిళ కమిషన్ కూడ దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని షర్ఫుద్దీన్ హమేద్ డిమాండ్ చేశారు.

# వట్టినాగులపల్లిలో ప్రజలకు అండగా ఉంటాం

## – మాజీ సర్పంచ్ స్వరూప నాగే ష్ యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : వట్టినాగులపల్లి ప్రజల కష్టసుఖాల్లో భాగంగా పని చేస్తానని వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ అన్నారు. గురువారం బుసత్తి అమ్ములు కూతురు వివాహానికి పుస్తెమెట్టలతో పాటు రూ.11 వేల ఆర్థిక సాయాన్ని స్వరూప నాగేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా స్వరూప నాగేష్‌యాదవ్ మాట్లడుతూ.. స్ధానికంగా పేదలకు అండగా ఉంటున్నామన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సత్వరమే పరిష్కారానికి తమ వంతు చొరవ చూపుతున్నట్లు వివరించారు. స్ధానికంగా వివాహం జరిగే క్రమంలో పెళ్లి కూతురు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు పుస్తె మెట్టలను బహూకరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది ఇప్పటి వరకు సాయం చేసినట్లు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టడం జరుగుతుందని వివరించారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## – మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆర్డీఓ – నాన్‌లే అవుట్ ప్లాట్ల పరిశీలన



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ ఆర్డీఓ వెంకటమాధవరావు సూచించారు. పట్టణంలోని మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆర్డీఓ పాల్గొని పలు సూచనలు, సలహాలు అందజేసి మాట్లాడారు. ఎల్ఆర్‌కు వచ్చిన దరఖాస్తులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సర్వే నెంబర్లు, ప్లాట్ దరఖాస్తుల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాంభూమి వంటి విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. దరఖాస్తు దారులను అయోమయానికి గురి చేయవద్దని, క్షేత్రస్థాయి పరిశీలనలకు వెళ్లడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అది ప్రభుత్వ స్థలమా? లేక ప్రైవేటు స్థలమా? అన్న విషయాన్ని ఖచ్చితంగా నిర్ధారించుకోవాలన్నారు. నాలాలు, చెరువులు, కుంటల వంటి స్థలాలు ఉంటే వాటిని ఖచ్చితమైన నిర్ధారణ చేసుకోవాలన్నారు. పట్టణంలో 15వేల ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు ఉన్నాయని, అందులో 3వేల దరఖాస్తులు పూర్తయ్యాయని, మరో 12వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అనంతరం పట్టణ శివారులోగల నాన్‌లే అవుట్ ప్లాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకన్నతోపాటు రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కందుకూరులో పోచమ్మ బోనాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): మండలంలోని కందుకూరు గ్రామంలో గురువారం గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాన్ని నెత్తిన పెట్టుకుని బయలుదేరి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజులవిన్యాసాలతో, తొట్టెల ఊరేగింపుతో గ్రామస్తులంతా అమ్మవారి ఆలయానికి చేరుకుని వర్షాలు బాగా కురింపించి ప్రజలకు చల్లని దీవెనలు అందించాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అందరికీ విద్యా అందని ద్రాక్ష

- విద్యా హక్కుచట్టం అమలులో కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యం
- సమానత్వం ప్రగతి శీలసమాజానికి అవరోధం
- టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.వెంకటరత్నం



సంఘ సభ్యత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు.

కోటపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22):రాజ్యాంగం అమలులోకి వచ్చి పదిహేళ్లలోనే 14 ఏళ్ల వయసు గల బాలలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలనే లక్ష్యం లేదని అందరికీ విద్యా అందని ద్రాక్ష గా మిగిలిపోయిందని టి ఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సీ హెచ్ వెంకట్ రత్నం గురువారం కొట్ పల్లి మండలంలోని మోత్కుపల్లి, బార్వాద్ కరీంపూర్, కంకణాలపల్లి, మలశెట్టిపల్లి,రాంపూర్ , కోటపల్లి పాఠశాలలో సంఘ సభ్యత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా బాధ్యతగా అందించవలసిన విద్యా హక్కు మారడానికి ఆరు దశాబ్దలు పట్టిందని, అయినా చట్టం పేదలకు చుట్టం కాదనే సత్యాన్ని బాలబాలికల ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం - 2009 తేట తెల్లం చేసిందని విద్య కమిషన్లు చెప్పిన సిఫారసులు కాగితాలకే పరిమితం అయ్యాయని, కీలక సిఫార్సులు చేసిన కొఠారి కమిషన్ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని చెప్పిన మాటలు గ్రంథాలలోనే అందంగా నిక్షిప్తం చేయబడ్డాయని , అరకోర బడ్జెట్ కేటాయింపులు, అసౌకర్యాలతో ఉన్న పాఠశాలల ప్రాంగణాలు, టీచర్ల కొరత, విద్యా వాలంటీర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ హవర్లి బేస్డ్ లాంటి రూపాంతరత పేర్లతో సతమవుతున్న టీచర్ల సమస్య పరిష్కారం పరిశీలిస్తే వీటి మధ్య కళ్ళముందే ఆవిష్కమయ్యే అందమైనఅందమైన భవితను ఊహించుకోవడం కష్టంగా ఉంటుందనీ 'అందరికీ సమానంగా నాణ్యత'గా అందించాల్సిన విద్య అంగడి సరుకుగా మారిందని చదువు' కొనే ' స్తోమత, వారి స్థాయిని బట్టి విద్యా, జ్ఞానం, నైపుణ్యాలు అన్నట్టుగా మారిందని, ఇది విద్యా అతాలకుతలం చేసే ప్రమాదకరమైన ,అంతరాల ఆగదాలకు కారణం అయ్యే ప్రమాదం ఉందని, కార్పోరేట్ విద్యను యద్దేచగా మార్కెట్ వస్తువుగా, కోట్లు ఆర్థిస్తుంటే , పేద, బడుగు వర్గాలు అవి మనకందే చదువులు కావనట్లుగా చూస్తున్నారని, సాహసించి సంపన్న ,వర్గాలుగా మారే మార్గమిదే అన్నఅపోహలతో లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించైనా సరే కార్పొరేట్ విద్యే మావాడికి కల అంటూ చేసే ప్రయత్నాలు అప్పుల భారంగా కృంగిపోవడానికి కారణం అవుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా మన తరువాత స్వతంత్రం వచ్చిన దేశాల సైతం అక్షరాస్యతలో ముందున్నాయని అందరికి విద్య అందిస్తున్నాయి అమెరికా అలాంటి దేశాలు పాఠశాల విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత భావిస్తుంటే మనదేశంలో విద్య ప్రైవేట్ పెద్ద జాడంగా మారిందని కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో దేశాన్ని తిరోగమనం వైపు ప్రయాణించే మార్గాన్ని ఎంచుకుందని,సైన్స్ స్థానంలో మూఢనమ్మకాలు విద్యార్థులను కమ్మేసి విధంగా, చరిత్రలోని అంశాలు భవిష్యత్ తరాలకు మెదడులో చోటు లేకుండా చేసి ప్రయత్నంతో సిలబస్ లోని పాఠ్యాంశాలు ఆశాస్త్రీయంగా మార్చివేసిందని బడ్జెట్ కేటాయింపు స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో ఆరు శాతం కేటాయించాలని మూల సూత్రము అమలు మాటలన్నీ మిగిలిపోతుందని కేటాయింపులు ఏనాడు మూడు శాతం మించలేదని, జాతీయ విద్యా విధానం-2020 లో ఆరు శాతం బడ్జెట్ కేటాయింపుల అవశ్యకత నొక్కి చెప్పిన ,ఆ విషయం తప్ప మిగతా అంశాలపై కేంద్రీకరిస్తుంది ఏమైనా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర అనంతరం కూడా దేశ ప్రజలందరికీ విద్యలో వెనుకబాటుతనం అంతరాల శ్రేయష్కారం కాదని సమానత్వం ప్రగతిశీల సమాజానికి, పెద్దవరోధమని వీటన్నింటినీ ప్రభుత్వంరంగంలోనే విద్యను బలోపేతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యం ప్రభాకర్, కోట్ పల్లి మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వెంకట్ రెడ్డి, కె రాజు ,నర్సింలు,రాజశేఖర్,వెంకట్ నరసింహారెడ్డి,, గోపాల్, రామచంద్రయ్య, ఏ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో అందరికీ రుణమాఫీ చేయాలి

- రుణమాఫీ లేక రోడ్డుకి ఆందోళనకు దిగిన రైతులు
- కోటపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్



ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని రైతులతో ధర్నాకు దిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

కోటపల్లి, మేజర్‌న్యూస్(ఆగస్టు 22):ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేయడం మానేసి అందరికీ రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో గురువారం కోటపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రుణమాఫీ అందని రైతులతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంద్రాగస్టు కల్లా ప్రతి రైతుకు రుణమాఫీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ 40% మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని, చేయడం చేతకాని అప్పుడు చెప్పడం ఎందుకు అని అన్నారు. రుణమాఫీ వస్తుందని ఆశతో బ్యాంకుల చుట్టూ రైతులు ప్రతినిత్యం తిరుగుతున్నారని, నేడు రుణమాఫీ రాక రోడ్డుపై ఆందోళన కార్యక్రమానికి పూనుకున్నారన్నారు. ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ అందించాలని రైతుల తరఫున ఆయన కోరారు. రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే.. ముఖ్యమంత్రి రుణమాఫీ చేసాము సంబరాలు చేసుకోండి అని చెప్పడం సిగ్గుగా ఉందని అన్నారు. కెసిఆర్ కుటుంబంపై విమర్శలు మానుకొని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని దేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజల తరఫున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు మల్లేశం, మాజీ సర్పంచులు రామచందర్, గొడ్డలి మల్లయ్య, రైతులు తదితరులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుల్కచర్లలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నేతలు



నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.



సీఎం దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ అసంపూర్తిగా ఉన్నదని, దానిని సంపూర్ణంగా చేయాలనే ఉద్దేశంతో గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టారు. మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రతి ఒక రైతుకు వెంటనే రుణమాఫీ చేయాలని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... చేతకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి పూర్తి మొత్తంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్త బలిజ రాజు, మాజీ మండల అధ్యక్షుడు సార శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, రాజప్ప, గుండుమల్ల నర్సింలు, మహిపాల్ రెడ్డి, గండి లక్ష్మణ్, మొగులయ్య, రాములు, బాలకృష్ణ గౌడ్, శ్రీశైలం, తుల్సిరాం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బీజేపీ నేతలు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః కుల్కచర్ల మండలంలో జరిగిన పలు వివాహ శుభకార్యాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, తాండూరు అసెంబ్లీ బిజెపి నాయకుడు రమేష్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని విజయ చంద్ర ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కమ్మరి మోనా చారి కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదే విధంగా పీరంపల్లి గ్రామ పంచాయతీలో సుంకు మల్లేశం నూతన గృహప్రవేశం కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.వారి వెంట వికారాబాద్ జిల్లా నాయకులు,పరిగి నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ బంద్ ప్రశాంతం



నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ ఐక్యవేదిక సంఘం నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ఃబంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సేవ్ బంగ్లాదేశ్ హిందూస్ అనే నినాదంతో చౌడాపూర్ మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన హిందువులు మండల కేంద్రంలోని ర్యాలీగా పలు వీధులగుండా కొనసాగుతూ ప్రధాన చౌరస్తా వరకు చేరుకుని రోడ్డు మీద బైఠాయించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ...బంగ్లాదేశ్‌లో మైనార్టీలు అయిన హిందువులపై మత మౌఢ్యంతో దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలను కఠినంగా అణచి వేయాలన్నారు. అమాయక హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించేలా ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ చదువులకు వెళుతున్న విద్యార్థికి ఎస్వైఆర్ ఫౌండేషన్ చేయుత



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న సామల సందీప్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 22) : ఎస్వైఆర్ ఫౌండేషన్ పేద విద్యార్థులకు అండగా ఉంటూ వారి ఉన్నత చదువులకు తోడ్పాటు అందిస్తుందని ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లిలోని అంజని పాఠశాలలో చదివి ఉన్నత చదువులకు యునైటెడ్ కింగ్ డమ్ వెల్తున్న పోచారం గ్రామం అన్నానగర్‌కు చెందిన పోతు సాయి తేజ తండ్రి ప్రభాకర్‌కు గురువారం ఎస్వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి చేతుల మీదుగా చెక్కు ద్వారా 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు దాతల చేయుతను అందించాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. క్రమశిక్షణతో కష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. సాయి తేజ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈడి కార్యాలయం ముట్టడి

★ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయినిపల్లి రాఘవేందర్‌రెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 22): కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈడీ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగిందని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయినిపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి అసెంబ్లీ వద్దనుండి గన్‌పార్కు స్థూపం ర్యాలీగా వెళ్లి పారిశ్రామిక వేత్త ఆదాని సెబిలో కుమ్మక్కై కృతిమంగా షేర్లను పెంచుకోవడంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ( జేపీసీ)తో విచారణ జరిపించాలనే డిమాండ్‌తో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈడీ కార్యాలయం ముందు బైఠాయించాడు.

## లార్డ్స్ ఒలంపియాడ్‌లో ఐఐటి సోపానాలు



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐఐటి ఒలంపియాడ్ ఫౌండేషన్ పోటీ పరీక్ష నియమావళిని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, ఈ అభ్యాస అకాడమీ సీఈవో డాక్టర్ ఫణిపవణ్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ... లార్డ్స్ విద్యాసంస్థల సాధారణ విద్యార్థుల మేధస్సుకు ప్రణాళిక బద్దంగా సాన బెట్టి ఐఐటీలను తీర్చిదిద్దడంతో విశేష కృషి చేస్తుందని అన్నారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ... నేటి విద్యార్థులు అన్ని రంగాలలో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి లార్డ్స్ విద్యాసంస్థలు కృషి చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మేయర్ పారిజాత



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): గుర్రంగూడ పోస్టల్ కాలనీలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహరెడ్డి ప్రతేక్య పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్,నర్సింగ్‌రావు, చంద్రయ్య, గణేష్, చంద్రకుమార్, రాము, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయం ముందు దద్దరిల్లిన రైతు నిరసన దీక్ష



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): రైతు ఋణ మాఫీతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి పిలుపు మేరకు బాలాపూర్ మండల కార్యాలయం ముందు రైతులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం మంది రైతులకు ఋణమాఫీ జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు పూటకోమాట, రోజుకో మాట మాట్లాడుతూ రైతులను గందరగోళం చేస్తున్నారని అన్నారు. బడ్జెట్‌లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం 18 వేల కోట్లు ఖర్చు చేసిందని ఆరోపంచారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, రైతులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో నాటుదాం ఒక మొక్క



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : అమ్మ పేరుతో నాటుదాం ఒక మొక్క అని చౌదరిగూడ ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, తహశీల్దార్ జగదీశ్వర్ అన్నారు. చౌదరిగూడలోని 10శాతం గ్రామ పంచాయతీ భూమిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, తహశీల్దార్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు నాటి పెంచడం ఒక్కటే మార్గమన్నారు. అందుకే ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి పరిరక్షించాలన్నారు. మొక్కలు పెరిగి పెద్దవైతే ఫలాలు ఇవ్వడంతోపాటు సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని, తద్వారా ఆహార కొరత తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హన్మంత్‌రెడ్డి, ఏపీఎం నర్సింహులు, కార్యదర్శి పాండురంగం, టీఏ లక్ష్మారెడ్డి, మహిళా సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : వర్షాకాలంలో వచ్చె సీజనల్ వాద్యుల బారిన ప్రజలు పడకుండా ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మీషన్ భగీరథ మాజీ చైర్మెన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసి,ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ప్రలజకు సూచించారు. మండల పరిదిలోని మెదక్ పల్లి గ్రామంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ ఆద్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ నరేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు దర్వుల శంకర్, తదితరులతో కలిసి ప్రారంభించారు. అనుభవజ్ఞులైన డాక్టర్అఖిల్, డాక్టర్ అనిల్, కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 155 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, బిపి, షుగర్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధులకు చికిత్సలు అందించి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరేష్, దరువుల శంకర్, గౌడ సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, దరువుల అశోక్, దరువుల రజనీకాంత్, పాండు, దయాకర్, మనోహర్, రాములు, శ్రీశైలం, నవీన్, శ్రీశైలం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్‌ను కలిసిన మాజీ ఎంపిపి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ వేద రజిని సాయిచంద్‌ను గురువారం హైద్రాబాద్‌లోని ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్ నాయక్ తెలిపారు. సాయిచంద్ అకాల మృతి అనంతరం కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకొని ఆమె కుటుంబానికి బిఆర్ఎస్ అండగా వుంటుందని భరోసానిచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట మాడ్గుల మండల బిఆర్ఎస్ నాయకులు ఉన్నట్లు మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ తెలిపారు.

## ముదిరాజ్ మహసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా బి.శ్రీనివాస్ ముదిరాజ్ నియామకం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : తెలంగాణలో ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బోద్రమోని శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయనను మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు రుణపడి ఉంటానని ముదిరాజ్ కులస్థుల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడించారు. ముదిరాజ్‌లు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వివరించారు. ముదిరాజ్‌లను ఐక్యం చేసి హక్కుల కోసం పోరాడుతామని వివరించారు.

## పెద్ధమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 22): కందుకూరు మండలం సార్లరావులపల్లిలో పెద్దమ్మతల్లి ఆయల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గురువారం వేద పండితుల మంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పెద్దలు హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్, శ్రీను నాయక్,బీమారావు,లక్పతి నాయక్, మాజీ ఉపసర్పంచ్ కవితా శ్రీరామ్,జోషి, సోమ్లా నాయక్, సుమన్ శ్రీనివాస్, లిచ్చిరాం, రాజేష్,హరిలాల్, రఘుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం స్ఫూర్తిదాయకం –పి.గణేష్ మాదిగ



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేశారని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, గండిపేట్ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ అన్నారు. గురువారం ఆయన మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎన్నో కష్టనష్టాలను ఓర్చి చివరకు సాధించారని గుర్తు చేశారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా, వెన్నుపోటు పొడిచినా పోరాటాన్ని మాత్రం వీడలేదని గుర్తు చేశారు. ఇలాంటి నాయకునితో కలిసి పోరాటం పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గోపాల్ మాదిగ, గుండు మల్లప్ప మాదిగ, భిక్షపతి మాదిగ, రామేశ్వరం శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీసు అకాడమీలో ఘనంగా రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి 155 వ జయంతి వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : రాజబహద్దూర్ వెంకట రామి రెడ్డి నేటి పోలీసులకు ఆదర్శనీ యుడని తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్ అన్నారు. గురువారం వెంకట్ రామిరెడ్డి 155 వ జయంతి వేడుకలను అకాడమి డైరెక్టర్ అభిలాష్ బిష్త్ ఆదేశాల మేరకు అకాడమీలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీధర్ మాట్లాడుతూ.. వెంకట్‌రామిరెడ్డి మత సామరస్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారని చేశారు. 7 వ నిజాం హయాంలో కొత్వాల్‌గా ఉంటూనే బల్దియాలో సభ్యుడిగా ఉండి స్ట్రీట్ లైట్స్ వేయించారని వివరించారు. వీధులు శుభ్రం చేయించడం, పీస్ కమిటీలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజా బహద్దూర్ వెంక ట్‌రామిరెడ్డి కుటుంబ సభ్యులు రుక్మిణిరెడ్డి, అనురాధరెడ్డి, వెంకట్ రమణరెడ్డి, ట్రస్ట్ సభ్యులు లక్ష్మీకాంతరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, సునిత మోహన్ పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరం

● ఆకతాయిలు వేధించినా, అనుమానితులు గా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలి

● పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ ● అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః మానవ అక్రమ రవాణ చట్టరిత్య నేరమని, ఎవ్వరైనా ఆకతాయిలు వేధించిన , అనుమానితులుగా కనిపించినా వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని పరిగి ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.....అక్రమ రవాణా అనేది చాలా నేరమని ఎవ్వరూ కూడా ఎవ్వరినీ నమ్మొద్దన్నారు. నమ్మి మోసపోయేవాల్లె ఎక్కువ ఉంటారని అదికూడా అక్రమ రవాణా గా మారుతుందన్నారు. నమ్మించి బయటికి తీసుకెళ్ళి మోసం చేసి వదిలిపెట్టడం కూడా అక్రమ రవాణ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. బ్రతుకుతెరువు కోసం మోసపూరిత మాటలు చెప్పి బయటికి తీసుకెళ్ళి శ్రమ దోపిడీ, శారీరిక దోపిడీ చేయడం అక్రమం అన్నారు. వ్యక్తులను బెదిరించి పని చేయించడం,


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

బలవంతంగా పని చేయించడం కూడా చట్ట రీత్యా నేరమని సూచించారు. అబద్ధాలు చెప్పి మాయ మాటలు చెప్తూ పిల్లలను, మహిళను, వ్యక్తులను అవహరించటం వంటి అంశాలు అక్రమ రవాణా కొరకు ప్రేరేపించటంలో భాగం అవుతుందని ఇది కూడా చట్ట ప్రకారం నేరమని తెలిపారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసులకు 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. అదే విధంగా గ్రామంలో బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారాన్ని , బాల కార్మికులుగా పని చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తె వెంటనే 1098 నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని కష్టపడి చదవాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంధ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఏ హెచ్ టీ యూ హెడ్ కానిస్టేబుల్ అలీ మొద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ సాఫియా సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ధరఖాస్తుల ఆహ్వానం

● డి.ఈ.ఓ. ఐ విజయ కుమారి


డిఈఓ విజయ కుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష కోసం 2024-25 విద్యా సంవత్సరం కు సంభందించి జిల్లాలోని 8వ, తరగతి విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి తెలిపారు. బుధవారం ఆమె ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతూ విద్యార్థుల కుటుంబ సభ్యుల వార్షిక ఆదాయం రూ.3.50 లక్షల లోపు ఉండాలని,పరీక్ష రుసుము జనరల్, బీసీ విద్యార్థులు ఒక్కొకరికి రూ.100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు రూ.50 ఆన్లైన్ చెల్లించి, సంబంధిత దస్త్రాలను పాఠశాల హెచ్.ఎం.కు అందజేయాలన్నారు. వివరాలకు్బజ్బ్బుజ్బ్బు.జౌ౦.జీ వెబ్సైట్ ను సంప్రదించవచ్చని డి.ఈ.వో విజయ కుమారి వెల్లడించారు.

# ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

● బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి


నిరసన తెలుపుతున్న నాయకులు

దారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు పట్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని వికారాబాద్ నుండి తాండూర్ వైపుగా వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పంట రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాదేశాల మేరకు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయాకే స్పందిస్తారా

● దోమ మండలంలో కుప్పలు తెప్పలుగా విద్యుత్ సమస్యలు ● విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి పోతున్న ప్రజల ప్రాణాలు ● స్పందించని విద్యుత్ అధికారులు


ప్రమాదకరంగా ఇంటిపై ఉన్న కరెంట్ తీగలు

దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 22)ః అధికారుల నిర్లక్ష్యంతో సామాన్యులు విలవిల. ఏ సమయంలో ఏ రూపంలో ప్రమాదం ముంచుకొస్తుందో అని భయాందోళనలో ప్రజలు. వికారాబాద్ జిల్లా దోమ మండలంలో విద్యుత్ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇక్కడ సమస్య ఉంది అంటూ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుంది అంటూ మండల వాసులు వాపోతున్నారు.


ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్


ఒరిగిన విద్యుత్ స్తంభం


. బండి నరసింహులు, రాకొండ


రూప్ సింగ్, బ్రాహ్మణపల్లి పెద్ద తాండ

అధికారుల నిర్లక్ష్యం కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్ద తండా లో రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయగా దానికి కంచ లేకపోవడంతో మూగజీవాలు మృత్యువాత పడి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, అంతేకాక మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఇంటి పైనుంచి విద్యుత్ లైన్ వెళ్లడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందోనని, చిన్నపిల్లల ఇంటి పైకి వెళ్తే ఎక్కడ విద్యుత్ షాక్ తగులుతుందో అంటూ ఆ కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దానికి తోడు గతంలో పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన ఈ సమస్యను పట్టించుకోవడం లేదంటూ వాపోయారు. ఇదే కాకుండా మండల పరిధిలోని దోమ నుండి పరిగి వెళ్లే రహదారి పక్కన అటవీ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒరిగి ప్రమాదకరంగా మారిన వాటిని పట్టించుకునే నాథుడు మండల వాసులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.ఇంటి పైనుంచి విద్యుత్ లైన్ వెళ్లడంతో ఇబ్బందిగా ఉంది. వర్షాకాలం సమయంలో కొన్ని సందర్భాల్లో ఇంటికి విద్యుత్ సరఫరా కూడా అవుతుంది. ఈ విషయం అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు.బండి నరసింహులు, రాకొండ రోడ్డు ప్రక్కన ట్రాన్స్ఫారం ఉంది. ఇంతకుముందు కూడా విద్యుత్ షాక్ తగిలి మేకలు చనిపోయాయి అధికారులకు చెప్పినం కానీ కంచ ఏర్పాటు చేయడం లేదు.రూప్ సింగ్, బ్రాహ్మణపల్లి పెద్ద తాండ.

# షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

● మాజీ సర్పంచ్ రాజిరెడ్డి


నిరసన తెలుపుతున్న దృశ్యం.

దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 22)ః షరతులు లేకుండా వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలని కోరుతూ దోమ మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది కేటీఆర్ పిలుపు మేరకుదోమ మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రైతులు పార్టీ నాయకులు పెద్ద యెత్తున పాల్గొని ఎస్బిఐ బ్యాంక్ ముందు రైతులనదరికి రుణాలు మాఫీ చేయాలని మాఫీ వచ్చిన రైతుల ఖాతాల్లోబ్యాంకర్లు నగదు జమచేయడం లేదని దోమ మండల మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డ్ ప్రామాణికం కాకుండా రెండు లక్షల ఋణాలు మాఫీ చేయాలని బీ అరెస్ నేతలు మల్లేశం, లక్ష్మయ్య, రాములు, ఆంజనేయులు,లు పేర్కొన్నారు.బ్యాంక్ నుండి రైతులతో బస్టాండ్ దగ్గర ర్యాలీగా వెళ్లి రోడ్ పై రైతులు నేతలు బై ట యించారు అనంతరం సీఎం దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ అన్ని గ్రామాల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని లెక్క చేయని అధికారులు

● బీజేఎంసీలో లక్షల రూపాయలు నిధులు వెచ్చించి చేపట్టిన పనుల్లో అలసత్వం ● చిన్న డ్రైనేజీ పైపులైన్లు వేయడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజ లు
● రోడ్లపై పారుతున్న మురుగు ● ప్రశ్నిస్తే సమస్య పరిష్కారానికి పైపులైన్లు వేయాలని సమాధానం ఇస్తున్న మున్సిపల్ అధికారులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 13 వ వార్డు కార్పొరేటర్ ఇంటి ముందు డ్రైనేజీ పొంగిపొర్లుతూ ఏరులై పారుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు బీజేఎంసీ అధికారులను కోరగా డ్రైనేజీ పైపులైన్‌లు చిన్నవిగా ఉండటం వల్ల మురుగునీరు పొంగిపొర్లుతుందని సమాధానం చెబుతున్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటే కొత్త పైపులైన్‌లు వేసుకోవాలని అధికారులు తెలుపుతున్నారు.ఇక్కడే కొత్త సమస్య...ఈ మధ్యకాలంలోనే లక్షల రూపాయలు వెచ్చించి ఈ వీధిలో కార్పోరేషన్ అధికారులు నూతన సీసీ రోడ్డును వేశారు. నూతన సీసీ రోడ్ వేసే ముందు కార్పోరేషన్ అధికారులు నూతన డ్రైనేజీ పైపులైన్ ఎందుకు వేయలేదని


రోడ్లపై పారుతున్న మురుగునీరు

ప్రశ్నిస్తున్నారు. అధికారం ఉంది కదా అని ఇలా ప్రజాధనం దుర్వినియోగం చేస్తారా అని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ప్రస్తుతం డ్రైనేజీ సమస్య పరిష్కారం కావాలంటే నూతన పైపులైన్లు వేస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం అవుతుందని తెలుపుతున్నారు. ఇప్పటికైనా కార్పోరేషన్ అధికారులు చిత్తశుద్ధితో పని చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచిస్తున్నారు. కార్పోరేషన్‌లో అభివృద్ధి పనులను చేపట్టే సమయంలో ప్రణాళికబద్ధంగా పనులు చేయాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా పనులు చేపడుతున్నారని స్థానికులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సేవాలాల్ సేన మండల కన్వీనర్‌గా అంగూర్ నాయక్ నియామకం


నియామక పత్రం అందుకుంటున్న అంగూర్ నాయక్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 22):సేవాలాల్ సేన కుల్కచర్ల మండల కన్వీనర్ గా అంగుర్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజు నాయక్ చేతుల మీదుగా నియమ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అంగూర్ నాయక్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సేవాలాల్ సేన ఇంచార్జ్ నేనావత్ అజాయ్ నాయక్, కొర్ర శ్రీనివాస్ నాయక్, హరినాథ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్


నిరసన తెలుపుతున నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులకి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు, ఒక్కో నాయకుడు ఒక్కోలా మాట్లాడటం చూస్తుంటే వారికి రుణమాఫీ పట్ల ఏమాత్రం అవగాహన లేదని ప్రజలకి స్పష్టంగా అర్థమైందన్నారు. ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెప్తుంటే.. మంత్రులు మాత్రం ఒక్కొక్కరు ఒక్కో మాట చెప్పటంతో రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ఓ వైపు ముఖ్యమంత్రి గారు రుణమాఫీ చేసాము సంబరాలు చేస్కోండి అని చెప్తున్నారు, రైతులు రుణాలు మాఫీ కాకా స్వచ్ఛందంగా వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు మరియు బ్యాంకులా ఎదుట ధర్నాలు చేస్తుంటే అవేవి పట్టని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి పటానికి పాలాభిషేకాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఒకసారి వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి రైతు రుణమాఫీ మీద నిజాలు మరియు బ్యాంకు ల ఎదుట రైతుల గోసలు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇంకా 40 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ ఫలాలు అందలేదన్నారు. రాష్ట్ర మంత్రులు చెప్పేదానికి రైతు రుణమాఫీకి ఎక్కడ పొంతన లేదన్నారు. ముందు రుణమాఫీ కోసం 49 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పిన కాంగ్రెస్ నాయకులు దాన్ని ఇప్పుడు కేవలం 7500 కోట్లకు సరిపెట్టారని ఈ విషయం స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారన్నారు. తెలంగాణ శాసన సభాపతి గడ్డంప్రసాద్ కుమార్ కు వచ్చిన రుణమాఫీ డబ్బులు రైతులకు ఎందుకు రాలేవని ప్రశ్నించారు. స్పీకర్ రైతు కావచ్చాని స్పీకర్ కు రావొద్దని మేము ఆనడం లేదని, ఆయన వాపసు ఇచ్చినప్పటికీరైతులకు కూడా కాంగ్రెస్ చెప్పిన విధంగా రుణమాఫీ చేయాలన్నారు. అసెంబ్లీ ముందు తెలంగాణ విగ్రహం పెట్టాలని బీఆర్ఎస్ ఆలోచిస్తే ఇప్పుడు అక్కడ తెలంగాణకు సంబంధం లేని వ్యక్తి విగ్రహం పెడుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని పేర్కొన్నారు. షరతులు లేకుండా ఒకే దఫాలో రుణమాఫీ చేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై విమర్శలు మానుకోని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజల తరుపున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# పాంబండపై టెంకాయల వేలం పాట


టెంకాయ వేలం నిర్వహిస్తున్న దృశ్యం.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (ఆగస్టు 22):కుల్కచర్ల మండల పరిధిలోని పాంబండ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం చిన్న జాతరకు సంబంధించి గురువారం టెంకాయల వేలం పాట జరిగింది. ఆలయ ఈవో సుధాకర్, ఆలయ కమిటీ చైర్మన్ నర్సమ్మ రాములు పర్యవేక్షణలో టెంకాయల వేలంపాట నిర్వహించడం జరిగింది. బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన కంకంటి వీరప్ప 2లక్షల 1వేయి రూపాయలకు దక్కించుకున్నట్లు తెలిపారు. టెంకాయలు అమ్ముకునేందుకు ఈనెల 26 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు అమ్ముకునేందుకు వీలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో లే అవుట్ రెగ్యులేషన్ స్కీమ్‌ను ప్రణాళికబద్ధంగా చేపడుతున్నట్లు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. గురువారం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మొత్తం మూడు టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు టీపీఎస్ వాణి, ఏఈఈ రాజ్‌కుమార్, మేనేజర్ మంజులతలు ఈ టీంలతో పని చేయించనున్నట్లు వివరించారు. ఈ మేరకు కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర పర్యవేక్షిస్తారని వివరించారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, విశ్వమోహన్, చైన్‌మెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

● గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి


పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి గురువారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో వివిధ కేసులకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో నేరాల కట్టడికి దోహదపడుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, డ్రంకన్ డ్రైవ్, ఫోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు న్చటారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్ రవూఫ్, ఏఎస్సై కమాల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 22): అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్, పాషాకాలనీలోని అనుమతి లేకుండా అనధికారికంగా నిర్మించిన 3,4,5,6 అంతస్థులను కూల్చివేయడం జరిగిందని ప్రదీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాలు నిర్మించి ఇబ్బందులు తెచ్చుకొవడం సరియైన పద్దతి కాద ని ఈ రోజు కాకాపోయిన రేపటి రోజు తప్పకుండా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో మెజార్టీ రైతులకు తీరని అన్యాయం

- రుణ మాఫీ కాక రైతుల పరిస్థితి అగమ్య గోచరం
- సీఎం రేవంత్ పై మండి పడ్డానేతలు
- ధూం ధాం గా జరిగిన ధర్నా



తాండూరులో ధర్నా చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్ట్ 22) మెజార్టీ రైతులకు రుణ మాఫీ కాకపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది అని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు పేర్కొన్నారు. రుణ మాఫీ కోసం బి ఆర్ ఎస్ పార్టీ తరపున చేపట్టిన ధర్నా కార్యక్రమం గురువారం నాడు తాండూరు లో ధూమ్ ధం గా జరిగింది తాండూరు టౌన్ లో నీ ఇందిరా చౌక్ లో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కుడా పరిస్థితి దారుణంగా ఉందని తమ స్వగ్రామంలోకుడా మెజార్టీ రైతులకు రుణ మాఫీ కాలేదు అని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణ మాఫీ చేస్తామని ఎన్నికల ముందు మాయ మాటలహామీలు ఇచ్చి ఇప్పుడు దగా చేస్తున్నరు అని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలు అడ్డమైన కొర్రీలు పెట్టీ కోతలు విధిస్తున్నారు అని వారు అన్నారు. రుణ మాఫీ కాక రైతులు మండి పోతున్నారు అని రైతులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వ పరిస్థితి ఘోరంగా ఉంటుందని అన్నారు. పాలించే సత్తా కాంగ్రెస నేతలకు చేత కాదు అని వారు పేర్కొన్నారు రైతు బంధు నిదులు కుడా ఇవ్వడం లేదు అని అన్నారు. జూన్ లో ఇవ్వవలసిన రైతు బంధు డబ్బులు నేటికీ ఇవ్వడం లేదు అని అన్నారు. మోసపూరితమైన కాంగ్రెస పార్టీ కి ఎందుకు ఓట్లు వేశం అని ఇప్పుడు అందరూ బాధ పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఎక్కడ చూసినా మాజీ సీఎం కెసిఆర్ ను తలచు కుంటున్నారని బి ఆర్ ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. వెంటనే ప్రతి రైతుకు రుణ మాఫీ చేసి రైతు బంధు డబ్బులు ఇవ్వాలి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నేతలు శ్రీశైల రెడ్డి, రాజు గౌడ్, నర్సింహులు, నర్సిరెడ్డి, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, నరేందర్ గౌడ్, కోహిర్ శ్రీనివాస్ యాదవ్, రామ లింగ రెడ్డి, వీరేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కృష్ణ, సలీం, తో పాటు వివిధ మండల లాలకు చెందిన నేతలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంక్షలు పెట్టి రైతన్నలు మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



దర్నా చేస్తున్న నాయకులు

బంటారం మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః తెలంగాణ ప్రభుత్వం ఆంక్షలు లేకుండా అందరికీ రుణమాఫీ చేయాలని, తప్పుడు ఆమీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ సంపూర్ణ రుణమాఫీ చేసేంతవరకు పోరాటాలు ఉదృక్తం చేస్తామని బంట్వారం మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ అన్నారు. బంట్వారం మండల కేంద్రంలో రైతు రుణమాఫీ పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆంక్షలు లేకుండా అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసేంతవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని, రుణమాఫీ ఎందుకు కాలేదో అనే అంశంపై ఏ ఒక్కరి దగ్గర సరైన సమాధానంలేదని, ప్రభుత్వం చిత్తశుద్ధితో రుణమాఫీ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలకే రైతులచే పాడే మోయించుకున్న ఘనత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ కు మాత్రమే దక్కుతుందన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు కాజా పాషా, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభు కుమార్,సీనియర్ నాయకులు రామచంద్రి, ఏలియా, అశోక్, శేఖర్, యువ నాయకులు నరేష్, రామ్ రెడ్డి, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన రేవంత్ సర్కార్

- స్పీకర్‌కు రుణ మాఫి
- అన్నదాతకు టోపీ
- పాత ధాన్యం కొనకపాయే 500 బోనస్ ఇవ్వక పాయే
- ఖరీఫ్ కు రైతు భరోసా ఎటుపాయే
- 2 లక్షల రుణమాఫీ ఉత్తమాటలయే
- మాజీ ఎంపీపీ మల్లేశం





పూడూర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయకపోవడంతో కాంగ్రెస్ అస్సలు రంగు బయటపడిందని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గురువారం మండల పరిధిలోని మన్నెగూడ ఎక్స్ రోడ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలేనని రైతు రుణమాఫీతో తేటతెలమైందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఉమ్మడి కుటుంబంలో రేషన్ కార్డ్ ఆధారంగా చూసిన ఒక్కరికైనా రెండు లక్షల రుణమాఫీ ఎందుకు కాలేదు చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని మండిపడ్డారు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేస జోకర్ మాటలతో పుటగడుపుతున్నారని వ్యంగస్థరాలు సందించారు. ఇకనైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు వినోద్ గౌడ్, బుచ్చన్న, వీరన్న, పాపయ్య, శివయ్య, మాజీ ఎంపిటిసిలు ఆదిల్, పోచయ్య, సీనియర్ నాయకులు వెంకటయ్య దయాగౌడ్ జాయిద్ అన్వర్ అలీ, లక్కం సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, మహబ్ ఆలి, నీరటి నరసింహులు మాజీ కో ఆప్షన్ సభ్యులు అన్వర్ అలీ, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్వర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, కుమార్ పాండు, హరికృష్ణ రెడ్డి, బాలయ్య, అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ టైపిస్టు వెంకటేష్‌కు సన్మానం



వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః దోమ మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ విధులు నిర్వహిస్తున్న బొంపల్లి గ్రామానికి చెందిన ముద్దం వెంకటేష్ జిల్లాలో ఉత్తమ టైపిస్టుగా అందుకోవడంతో గ్రామస్తులు ఆయనను గురువారం నాడు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధుల నిర్వహణ పట్ల నిబద్ధతతో పనిచేయడంతో ఇటువంటి పురస్కారాలను మరెన్నో అందుకోవచ్చని అంతేకాకుండా అందరి మన్ననలు పొందవచ్చునని అన్నారు. జిల్లా స్థాయిలో అవార్డు పొందడంతో అటు మండలంతో పాటుగా ఇటు గ్రామానికి కూడా ఖ్యాతి వచ్చిందని అన్నారు రానున్న రోజుల్లో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలోయువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటండి



మొక్కలు నాటుతున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దోమ నందు నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమక్షంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటి ఆ చెట్టును కాపాడే విధంగా ముందుకు వెళ్లాలని చెట్టు మనకు జీవనాధారం గా ఎంతో మేలు చేస్తున్నాయి. ప్రతి చెట్టు మన తల్లితో సమానంగా చూడాలని ఎంపీడీవో హెచ్. మహేష్ బాబు అందరిని కోరడమైనది. ఈనాటి కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రజిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయలక్ష్మి , ఎంపిఓ సోమలింగం, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ప్రభులింగం, ఏపీవో దస్తయ్య, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, టిఏ లు బాలయ్య, శ్రీనివాస్, వీరేంద్రబాబు, బాలమని, నారాయణరెడ్డి, అందరూ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు , ఫీల్డ్ అసిస్టెంట్ లు వివిధ గ్రామాలలో పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



నిరసన తెలుపుతున్న నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః దోమ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు తెలంగాణ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని నిరసన కార్యక్రమం ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరుతున్న బొంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి రగాపురం రాములు,సంగయ్య యాదవ్,కృష్ణాపురం రమేష్, పవన్ యాదవ్, అనంతయ్య యాదవ్, ప్రవీణ్ యాదవ్, మొయిన్ పాషా,ఖలీల్ పాషా, షేర్ ఖాన్,మోసిన్,బుక్క పాషా, గౌస్ బాయ్,రియాజ్,ఖలీల్, (సదర్),ఎం శ్రీనివాస్, కే నర్సింలు, ఏ అశోక్,మహేష్ (లక్కీ), ముద్దం వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి చేయూత



ఆర్థిక సహాయం అందజేస్తున్న సుధాకర్ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః వికారాబాద్ మున్సిపల్‌లోని 1 వార్డు అనంతగిరిపల్లి ( లక్ష్మీ నగర్ తండా) కు చెందిన పల్లవి నాయక్‌కి ఇటీవల హైదరాబాద్ లోని శ్రీ నిధి ఇంజనీరింగ్ కాలేజ్లో సీటు వచ్చింది. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబం చదివించలేని స్థితిలో ఉన్నందున ఈ విషయన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే సహృదయంతో స్పందించి అమ్మాయి చదువు నిమిత్తం రూ. 50,000 వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్ధ. సుధాకర్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పల్లవి కుటుంబసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యానాయక్, సామ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, రాజు, భాగయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి ఎన్నికలకు అవరోధాలు తొలగినట్లేనా..?

★వార్డుల వారీగా ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల చేసిన ఈ.సి ★గ్రామాల్లో ముందస్తు ఏర్పాట్లలో బిజీ బిజీగా సర్పంచ్ బరి ఆశావాహులు ★రిజర్వేషన్లపై ప్రభుత్వం క్లారిటి ఇస్తే గ్రామాల్లో మరింత ఊపందుకోనున్న ఎన్నికల సందడి

★కులగణన, రిజర్వేషన్ల మార్పు, జి.పిల పెండింగ్ బిల్లులపై క్లారిటి ఇవ్వకుండ ప్రభుత్వానికి ఎన్నికల నిర్వాహణ కష్టమే అంటున్న విశ్లేషకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): తెలంగాణలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతి ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించి ఓటరుజాబితాల తయారీకి షెడ్యూల్ ఖరారు చేయడంతో స్థానికంగా ఆనందం వ్యక్తమతున్నది. గత 2019 జనవరి 25న జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో సర్పంచ్‌లు, వార్డుసభ్యులుగా గెలుపొందినవారి పదవీకాలం ఈయేడాది జనవరి 23తో ముగియడంతో గత ఏడున్నర నెలల కాలంగా జి.పిలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ఈనేపథ్యంలో గ్రామాలు, తాండాలలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా రాష్ట్ర ఎన్నికల సంఘం వార్డుల వారీగా ఓటరు జాబితాల తయారీకి షెడ్యూల్‌ను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ , సెప్టెంబర్ 7 నుండి 13వరకు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, 9 నుండి 10వ తేది వరకు ముసాయిదా ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నుండి సలహాలు, సూచనల స్వీకరణ, సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురణతో పాటు ఈ జాబితా తయారీపై సెప్టెంబర్ 29న జిల్లా కలెక్టర్‌లతో ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేలా షెడ్యూల్ ఖరారు చేసింది. తెలంగాణలో ఇప్పటికే అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికలు ముగియగా గ్రామపంచాయతిలు, స్థానిక సంస్థల ఎన్నికలే తరువాయి నిర్వహించాల్సి వుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితా తయారీకి కసరత్తు ప్రారంభించడంతో మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిలతో పాటు నూతనంగా ఏర్పాటైన కొర్రతాండ జి.పిలో సైతం అప్పుడే సర్పంచ్ బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో అప్పుడే బిజీ బిజీగా మారారు.

2019 ఎన్నికల్లో మాడ్గుల మండల జి.పిల రిజర్వేషన్లు ఇలా..

మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిలలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన రిజర్వేషన్ల ప్రకారం 6 స్థానాలు జనరల్, 7 స్థానాలు జనరల్ (మహిళ) 2 స్థానాలు బిసి జనరల్, 3 స్థానాలు బిసి (మహిళ) 3 స్థానాలు ఎస్సీ జనరల్, 3 స్థానాలు ఎస్సీ మహిళ, 4 స్థానాలు ఎస్టీ జనరల్, 5 స్థానాలు ఎస్టీ మహిళకు కేటాయించడం జరిగింది. ఇందులో గుడితాండ, పల్లెతాండ, పల్గుతాండ, కాశగూడెం గ్రామపంచాయతిలు ఏకగ్రీవం అయ్యాయి.

స్థానిక, గ్రామపంచాయతి ఎన్నికలకు అవరోధాలు..

జనాభా దామాషా పద్ధతిన లోకల్‌బాడీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలుచేయాలని గతంలో వివిధ కులసంఘాలు, విపక్ష పార్టీలు డిమాండ్ చేయడంతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2024స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు ముందు కులగణన పూర్తిచేసేలా అప్పట్లో హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించినట్లు తెలిసింది. అదేవిధంగా 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే బిసి కులగణన పూర్తిచేస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించిన నేపథ్యంలో వెంటనే కులగణన పూర్తిచేసి జనాభా ప్రాతిపధికన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ అమలుచేయాలని బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఒకవేళ పాత రిజర్వేషన్ల ప్రకారం ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వాహణకు ముందుకెళితే వెంటనే న్యాయస్థానాలను ఆశ్రయించాలన్న యోచనలో బిసి సంఘాలున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలలో సైతం వర్గీకరణ పూర్తిచేసి ఆయా వర్గాలకు అనుగుణంగా రిజర్వేషన్ అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉన్నది. అంతేగాకుండ ఈ యేడాది జనవరిలో పదవీకాలం పూర్తిచేసుకున్న తాజా మాజీ సర్పంచ్‌లు జి.పిలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాకే ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించేలా చూడాలని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర కమిటి, సర్పంచ్‌ల జాయింట్‌యాక్షన్ కమిటిల సంయుక్త ఆధ్వర్యంలో గవర్నర్, మొదలుకొని ఎన్నికల కమీషన్, పలువురు రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసిన విషయం విధితమే. ఆయా డిమాండ్లను పరిష్కరించకుండ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వాహణకు పూనుకుంటే ఇబ్బందులు తప్పవని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఓటరు జాబితా అనంతరం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసి సంఘాలు ఏ విధంగా స్పందిస్తాయన్నది వేచిచూడాలని వారు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా గతకొంత కాలంగా వివిధ సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాల పేరుతో ఓటర్లను మచ్చిక చేసుకుంటున్న సర్పంచ్‌లు, వార్డుసభ్యులుగా బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహుల్లో మాత్రం నూతనోత్సాహం నెలకొంది.

# రైతు రుణమాఫీపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్‌కు లేదు

★పదేండ్ల పాలనలో రుణమాఫీ పేరిట అన్నదాతలను మోసం చేసింది బిఆర్ఎస్ కాదా ★రైతుబంధు పేరిట ఎకరాకు రూ.5వేలు ఇచ్చి వ్యవసాయరంగానికి సబ్సిడీలను ఎత్తేసి నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్‌ది ★ రైతు రణం పేరుతో బిఆర్ఎస్ రైతులను మభ్యపెట్టజూస్తున్నా వారిని నమ్మేస్థితిలో ప్రజలు లేరు

★కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నెలరోజుల్లోనే రూ.2లక్షల లోపు పంట రుణాలను మాఫీచేసి ఇచ్చిన మాట నిలుపుకున్నది

★కాంగ్రెస్ రైతురుణ మాఫీపై మాట్లాడేముందు బిఆర్ఎస్ తమపాలనలో చేసిన రుణమాఫీని మననం చేసుకోవాలి : మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): రైతులకు లక్ష రూపాయలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామంటూ ఊదరగొట్టిన బిఆర్ఎస్ తమ పదేండ్ల పాలనలో కేవలం నాలుగు విడతలుగా చెల్లించిన నిధులు బ్యాంకుల వడ్డీలకే సరిపోయి రైతుల పట్టాదారు పాస్‌బుక్కులు బ్యాంకుల్లోనే మూలుగుతున్నట్లు మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ ఆరోపించారు. లక్ష రూపాయల రుణమాఫీ పేరుతో అరకొర నిధులు ఇచ్చి రైతులను మభ్యపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం గావించేలా రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను కనుమరుగు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆయన విమర్శించారు. రైతు రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన రైతు రణం కార్యక్రమంపై గురువారం మాడ్గుల మండలం నర్సాయపల్లిలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కొత్త పాండుగౌడ్ మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్‌కార్డు జారీచేయకపోగా వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసి రైతుబంధు పేరుతో వందల ఎకరాలు ఉన్న భూస్వాములు, బడా వ్యాపారవేత్తలకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నదని, 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామి మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేస్తూ అన్నదాతల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నట్లు చెప్పారు. రైతు రుణమాఫీలో భాగంగా 2018 డిసెంబర్12 నుండి 2023 డిసెంబర్ 9నాటికి తెలంగాణలోని 40 బ్యాంకుల్లో పంట రుణాలు పొందిన 22లక్షల మంది రైతులకు ఈ యేడాది జూలై 15 నుండి ఆగస్టు 15లోగా కేవలం నెలరోజుల్లో మూడు విడతలుగా 18వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీకి చెల్లించినట్లు పాండుగౌడ్ చెప్పారు. అంతేగాకుండ ఇంకను బ్యాంకు అధికారుల తప్పిదాలు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డుల్లో తప్పిదాల వంటి వివిధ కారణాలతో రుణమాఫీ వర్తించని, లిస్టులో పేర్లులేని రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించి 2లక్షల రూపాయల లోపు రుణమాఫీ జరిగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను సమర్ధవంతంగా అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఏమి ఒరిగిందో గుర్తించాలని పాండుగౌడ్ హితవుపలికారు. 10యేండ్లు అధికారంలో ఉన్నప్పుడు పూర్తి రుణమాఫీ, వ్యవసాయరంగానికి రాయితీ, రైతుల ఇబ్బందులు బిఆర్ఎస్‌కు ఎందుకు గుర్తుకు రాలేదో ఆ పార్టీ నాయకులు సెలవియ్యాలని పాండుగౌడ్ కోరారు. ఇకనైనా కుటిల యత్నాలతో కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శించడం మాని బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తోలు దర్శన్, తోలు రాజు, సిగ వెంకటయ్య, తోలు జంగయ్య (బన్నీ), దర్శనం శివ, తోలు యాదగిరి, చాట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయతకు మారుపేరు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య

### – మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): కడ్తాల్ మండల పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లయ్య బుధవారం రాత్రి విధులు నిర్వహిస్తూ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. ఆప్యాయతకు మారుపేరుగా ప్రజలందరితో కలుపుగోలుగా వుంటూ మల్లయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కర్కల్‌పహాడ్ తాజా మాజీ ఎంపిటిసి పాత్లావత్ లచ్చిరాంనాయక్, మక్తమాధారం తాజా మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో గురువారం హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య చిత్రపటానికి వారు స్థానికులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ ఎంపిటిసిలు గోపాల్, మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, శారదపాండు నాయక్, మాజీ ఏఎమ్‌సి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, గూద రాములు, బొప్పిడి గోపాల్, ఎలగమోని యాదయ్య, బిక్యా నాయక్, సిద్ధిగారి వెంకటేష్, చింతకింది జంగయ్య, కాలే శీను, కంబాలపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి దారుణ హత్య

★అందరూ చూస్తుండగానే కత్తులతో దాడి చేసి పరారైన దుండగులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22):ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి దారుణ హత్యకు గురైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.ఖమ్మం జిల్లాకు చెందిన ప్రశాంత్(21) నాదర్గుల్ లో ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు.గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో ఇద్దరు స్నేహితులతో కలిసి బాలాపూర్ గణేష్ చౌక్ సమీపంలో మంది:37 అరేబియన్ రెస్టారెంట్ లో బిర్యాని తినేందుకు వచ్చి,పాన్ షాప్ సమీపంలో ఉండగా ఇద్దరు గుర్తుతెలియని దుండగులు కత్తులతో అతనిపై దాడి చేసి కడుపు చాతి పైన విచక్షణ రహితంగా పొడిచి పరారయ్యారు.తీవ్ర రక్తస్రావమైన ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి,అడిషనల్ డీసీపీ సత్యనారాయణ,ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి,బాలాపూర్ ఇన్స్పెక్టర్ భూపతి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.అనంతరం డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ. ప్రశాంత్ ను ఎవరు ఎందుకు హత్య చేశారనే కోణంలో క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ ను రప్పించి వివరాలు సేకరిస్తున్నామన్నారు.హత్య చేసిన నిందితుల కోసం గాలిస్తున్నామని,త్వరలోనే పట్టుకుంటామని డిసిపి తెలియజేశారు.అయితే ప్రేమ విషయమే యువకుడి హత్యకు కారణం అయి ఉండొచ్చని పలువురు అనుమానిస్తున్నారు.

## 5జీ ఫీచర్లతో ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ తన ఫుల్ లోడెడ్ ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్‌లో ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ 9ఎస్ 5జీలను విడుదల చేయడం ద్వారా మరోసారి ఇండస్ట్రీ బెంచ్ మార్క్‌లను సెట్ చేసింది. ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ ఫుల్లీ లోడ్ ఫర్ ది మెగాటాస్కర్స్–ప్రధానంఆ కళాశాల విద్యార్థులు, యువ నిపుణులకు వేగవంతమైన కనెక్టివిటీ, అంతరాయం లేని వినోదం అవసరం. ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ వారిని సులభంగా మల్టీ టాస్క్ చేయడానికి శక్తివంతం చేస్తుంది. వారి బిజీ షెడ్యూళ్లను సమర్థవంతంఆ నిర్వహించడానికి, రోజంతా కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది. ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఇది ఆకట్టుకునే 8ఎల్ ప్లస్ అన్టుట్యాస్కోర్‌తో సెగ్మెంట్ వేగవంతమైన కర్వ్డ్ స్మార్ట్ ఫోన్ నిలిచింది. ఐక్యూ జెడ్9ఎస్ 5జీ మీడియా టెక్ డైమెన్సిటీ 7300తో పని చేస్తుంది. ఇది 7ఎల్ ప్లస్ ఏఎన్‌టీయుటీయూ స్కోరును సాధిస్తుంది. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన 50 మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సార్, ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీలో అదనంగా 8మెగా పిక్సెల్ అల్ట్రా–వైడ్ లెన్స్ ఉన్నాయి. ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్‌లోని రెండు డివైజ్‌లు స్లీక్7.49ఎంఎం బాడీని కలిగి ఉన్నాయి. ఇవి తమ సెగ్మెంట్‌లో స్లిమ్ కర్వ్డ్ స్మార్ట్ ఫోన్‌లుగా నిలిచాయి. స్లిమ్ డిజైన్ ఉన్నప్పటికీ ఇవి 5500 ఎంఏహెచ్ భారీ బ్యాటరీని ప్యాక్ చేస్తాయి. అద్భుతమైన 3డి కర్వ్డ్ అమోఎల్ఇడి డిస్ప్లేను కలిగి ఉంటాయి. ఐక్యూ జెడ్ బ్రైట్‌నెస్, ఐక్యూ జెడ్9ఎస్ 5జీలో 1800 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ కోసం ఐపీ64రేటింగ్ ఉన్న ఈ రెండు ఫోన్లు ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్ టచ్ ఓఎస్ 14 ఆపరేటింగ్ సిస్టంపై పని చేస్తాయి.

# మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం

● మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారు శిక్ష నుండి తప్పించుకోలేరు ● రాచకొండ కమిషనర్ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః మహిళలు చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారు శిక్ష నుండి తప్పించుకోలేరని, రాచకొండ కమిషనరేట్ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాచకొండ కమిషనర్ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ అన్నారు. వనస్థలిపురం పరిధిలో నమోదైన రెండు విభిన్న లైంగిక దాడి కేసుల్లో నిందితులకు గరిష్ట శిక్ష పడేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన అప్పటి విచారణాధికారి, రాచకొండ కమిషనరేట్ కీసర పీఎస్ ఇన్స్పెక్టర్ ఎ.వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుల్లు మహేష్, శ్రీకాంత్ మరియు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి సునీత లను సీపీ సుధీర్ బాబు (ఐపిఎస్) ఎల్బినగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ సుదీర్ బాబు మాట్లాడుతూ... కొందరు దారితప్పిన యువకులు పాతికేళ్లలోపు యవ్వన దశలోనే సరైన మార్గదర్శకత్వం, చదువు లేకపోవడం వల్ల తాత్కాలిక ఆనందాల కోసం అమానవీయ నేరాలకు పాల్పడి నేరస్తులుగా మారుతున్నారన్నారు. జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాల్సిన యువత ఇలా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని, తద్వారా తమ విలువైన యవ్వనం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని, ఇప్పటివరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో 16 పోక్సో కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది అని తెలిపారు. లను గౌరవించడం, వారికి అండగా నిలబడడం వంటివి యువత అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను సరైన మార్గంలో పెంచాలని, మహిళలను గౌరవించడం వంటివి నేర్పాలని పేర్కొన్నారు. చిన్నారులు కూడా తమకు ఇంట్లో, పాఠశాల, వీధుల్లో పొరుగువారితో ఎదురయ్యే రకరకాల వేధింపులు, అసభ్య ప్రవర్తన వంటి వాటి గురించి నిర్భయంగా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, సీ.సీ.ఆర్.బి ఎసిపి రమేష్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన సిఎం రేవంత్ రెడ్డి

● రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలి
● పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి బస్టాండ్ ముందు నిరసన తెలుపుతున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



తెలంగాణ తల్లి ఫొటోకు పాలభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (ఆగస్టు 22)ః రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని ప్రకటించి నేడు అధికారంలోకి రాగానే షరతులు పెట్టీ సీఎం రేవంత్ రెడ్డి రైతులను నిలువునా మోసం చేశాడని వెంటనే రైతులందరికీ రుణ మాఫీ చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీ ఆరెస్ పార్టీ పిలుపు మేరకు గురువారం పరిగి బస్టాండ్ ముందు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... తెలంగాణ రైతాంగానికి రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పంచింది వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలని అప్పటిదాకా ప్రభుత్వం పైన రైతుల పక్షానా పోరాటం చేస్తామని హెచ్చరించారు.



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీ ఆరేస్ నాయకులు.

# ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

● మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



కొడంగల్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ లక్ష రుణమాఫీ చేస్తేనే రూ.17 వేల కోట్లు అయినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రూ.18వేల కోట్లు ఎలా అవుతాయని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, రైతు బంధు ద్వారా లక్ష రెండు వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో బీఆర్ఎస్ జమ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ అని చెప్పి మూడు విడతలుగా చేసి ఆంక్షలు విధించడం సరైంది కాదన్నారు. డెడ్ లైన్లు, అడ్డగోలు మాటలతో రుణమాఫీ ఎగ్గొటేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఏకకాలంలో రూ.2లక్షలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. రుణమాఫీ మొత్తం అయిందంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఓ వైపు చెబుతుండగా మరో వైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదనని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసేంత వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో రైతులు, ప్రజలను మోసగించిందని ర్యాలీగా బయలుదేరి వెళ్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సత్యనారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌కు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు శేరి నారాయణరెడ్డి, రఘుపతిరెడ్డి, కోట్ల యాదగిరి, మహిపాల్‌రెడ్డి, కోట్ల మహిపాల్, మడిగె శ్రీనివాస్, డాక్టర్ వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రెడ్డి, దేశ్యానాయక్, మహేందర్‌రెడ్డి, చాంద్‌పాష, పకీరప్ప, భీములు, నరేశ్, శ్రావణ్, సంతోష్, శ్యామలయ్యగౌడ్, నెహ్రూనాయక్, జగదీశ్‌తోపాటు పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# నేడు విద్యుత్ అంతరాయం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ సురేందర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవరయంజాల్ విద్యుత్ సబ్ స్టేషన్ లో 11కేవీ కొత్తపేట్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు దేవరయంజాల్ వై జంక్షన్ నుంచి ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఉన్న గోదాములకు, వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈఎంఆర్ఐ మెయిన్ గేట్ నుంచి కొంపల్లి బ్రిడ్జి వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని శామీర్ పేట విద్యుత్ ఏఈ కోరారు.



# బంటారం నూతన ఎస్ఐ మహిపాల్ రెడ్డిని కలిసిన రాజేందర్ రెడ్డి



బంట్వారం, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22)ః బంటారం మండల నూతన ఎస్సై మహిపాల్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన సల్బత్తపూర్ గ్రామానికి చెందిన మంబాపురం రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎస్సై మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ .. మండలంలోని శాంతిభద్రతలను పరిరక్షిస్తూ యువత చెడు మార్గంలో నడవకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న ప్రధాని నరేంద్రమోది

## జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు అమరవీరుల స్థూపం ఎదుట నిరసనలో కాంగ్రెస్ నేతలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : ప్రధాని మోడీ తన మిత్రులైన ఆదానీ, అంబానీల కోసం రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నాడని టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు విమర్శించారు. స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేయడం, ఆదానీ సంస్థలలో సెబీ చీఫ్ పెట్టుబడుల వ్యవహారంపై నెగ్గు తేల్చాలన్న డిమాండ్లతో జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు గురువారం దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా హైద్రాబాద్ గన్‌ఫౌండ్రి అమరవీరుల స్తూపం ఎదుట, ఈడీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించడం జరిగిందని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదానీ తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ కొరకు స్టాక్ మార్కెట్‌లో షేర్ల ధరలను కృత్రిమంగా పెంచిన ఆరోపణలపై విచారణ చేయాల్సిన సెబీ చీఫ్ తిరిగి ఆదానీ కంపెనీలలోనే పెట్టుబడులు పెట్టడం రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనమన్నారు. ఆదానీ కంపెనీలలో సెబీ చైర్మన్ మాదాబీ పురి పెట్టుబడులు పెట్టారన్న హిండెన్ బర్గ్ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి జెపిసి వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసినట్లు తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం జేపీసీ వేయడానికి నిరాకరిస్తుందని, పార్లమెంటులోనూ వాదనలు వినడానికి మోడీ ప్రభుత్వం సుముఖత చూపటం లేదని శ్రీనివాస్‌గౌడ్, భట్టు కిషన్‌రెడ్డి, గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు మండిపడ్డారు. ప్రధాని మోడీ తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆదానీ, అంబానీలతో ఏర్పడిన మిత్రుత్వంతో దేశంలోని ప్రధాన సంస్థలన్నీటినీ వారికి కట్టబెడుతున్నాడని విమర్శించారు. మొదట్లో మాట వినని సంస్థలపై ఐటీ , ఈడీ, సీబీఐ లతో దాడులు నిర్వహించడం, ఆ తర్వాత బెదిరించి ఆదానీలకు దక్కేలా చూడడంలో మోడీ మార్క్‌పాలన కొనసాగుతున్నదన్నారు. ఎన్డీటీవీపై సిబిఐ దాడులు నిర్వహించిందని, ఆ తర్వాత కొన్నాళ్లకే అదే ఎన్డీటీవీలో 64.7 శాతం షేర్లు ఆదానీ కంపెనీ సొంతమయ్యాయన్నారు. అంబుజా సిమెంట్‌పై 2020 మార్చిలో దాడులు నిర్వహించగా అదే ఏడాది సెప్టెంబర్‌లో అంబుజా సిమెంట్ ఆదానీ సొంతమైందని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాసేలా ఏకపక్ష విధానాలు అవలంబిస్తున్నందున్న రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాస్‌గౌడ్, భట్టు కిషన్‌రెడ్డి, గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మాడ్గుల మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, వివిధ నియోజకవర్గాలు, మండలాల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నట్లు వారు వెల్లడించారు.

# వైభవంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి తనయుడి వివాహం

## హాజరై ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-22) : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి తనయుడు పలుగుల ప్రణయ్ రెడ్డి-రమ్య రెడ్డి వివాహం గురువారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి ఓఆర్‌ఆర్ వద్ద ఉన్న వీఆర్‌సీ కన్వేన్షన్‌లో వైభవంగా జరిగింది. నూతన వధూవరులను మల్కాజ్‌గిరి పార్లమెంట్ శాసన సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు మందముల పరమేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్‌ఎస్ నాయకులు మంద సంజీవ రెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఘట్‌కేసర్ కమీషనర్ సాబీర్ అలీ, పలు పార్టీల నాయకులు అధికారులు తదితరులు హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహానికి హాజరైన పలువరు ప్రముఖులను వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు వివాహా విందులో పాల్గొని భోజన తాంబూలానుల స్వీకరించారు.

# ట్రాఫిక్ సమస్యలకు-ప్రమాదాలకు నిలయంగా తయారైన పురానాపూల్ చౌరస్తా

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత నాలుగు దశాబ్దాలుగా పురానాపూల్ చౌరస్తా ట్రాఫిక్ సమస్యలకు నేటికి నిలయంగానే మిగిలిపోతుంది. గత కొన్ని ఏళ్ళ క్రితం ఈ చౌరస్తా రోడ్డును కాస్త విశాలంగా మార్చినప్పటికి, ఈ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలకుమాత్రం ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. అసలే ఇరుకు చౌరస్తా...దీనికితోడు చౌరస్తా రోడ్డుకు అనుకునే ఆటోల పార్కింగ్.... మరోవైపు పురానాపూల్ బ్రిడ్జినుంచి బైపాస్ రోడ్డుకు వెళ్ళె మూల మలుపు రోడ్డును పూర్తి స్థాయిలో వెడల్పు చేయకపోవడం...వంటి సమస్యలే బుధవారం సాయంత్రం పురానాపూల్ బైపాస్ రోడ్డునుంచి స్కూటర్‌మీద తండ్రి,బిడ్డలుకల్సి యు టర్న్ తీసుకుంటుండగా,మూలమలుపువద్ద రోడ్డు కాస్త గుంతలమయంగా ఉండడంతో, తండ్రి,బిడ్డలు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలుకావడంతో స్థానికంగా తీవ్ర సంచలనంను సృష్టించింది. గత కొన్ని రోజుల ట్రాఫిక్ పైస్థాయి అధికారుల ఆదేశాలమేరకు పురానాపూల్ చౌరస్తాలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకుగాను గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ చౌరస్తా బైపాస్ రోడ్డుకు వెళ్ళె డివైడర్‌ను కాస్త వెనుకకు తీసుకుని సిమెంట్ దిమ్మెల డివైడర్‌ను ఏర్పాటు చేశారు. దీనివల్ల ఈ చౌరస్తావద్ద గతంలో మాదిరిగా కాకుండా పురానాపూల్ బ్రిడ్జినుంచి,గాంధీ బొమ్మవైపునుంచి వచ్చే వాహనాలన్ని బైపాస్ రోడ్డుకిందగల రామాలయం నుంచి యు టర్న్ తీసుకుని,జియాగూడ,టప్పాచబుత్రవైపు వెళ్ళేందుకు ట్రాఫిక్ పోలీసులు తగిన ఏర్పాట్లు చేసింది. అయితే, బైపాస్ రోడ్డులోగల దేవాలయం మూల మలుపు రోడ్డు ఇరుకుగా ఉండడం,కాస్త గుంతలు ఉండడం,పైగా ఈ యు టర్న్‌వద్ద ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో,జియాగూడ కమేళా బైపాస్ రోడ్డునుంచి అతి వేగంగా వచ్చే భారీ,ద్విచక్రవాహనాలు అడ్డుగా రావడంతో అక్కడకూడ ట్రాఫిక్ సమస్యలతోపాటు కాస్త రోడ్డు ప్రమాదాలకు దారితీస్తుంది. అందులో భాగమే, బుధవారం సాయంత్రం స్కూటర్‌మీద వెళ్ళుతున్న తండ్రి,బిడ్డలు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలుకావడానికి దారితీసింది. ఇలాంటి సంఘటనలు ట్రాఫిక్ పోలీసులు తీవ్ర తలనొప్పిగా మారింది. పురానాపూల్ చౌరస్తావద్ద ఆటో డ్రైవర్లమీద కఠినంగా వ్యవహరిస్తే, స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నేతలు రంగంలోకి దిగడం,బ్రిడ్జి మూల మలుపు రోడ్డును వెడల్పు చేద్దామని బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి దిగితే, ఆ సమయంలోకూడ స్థానిక ప్రజా ప్రతినిధులు,స్థానిక నేతలు అడ్డుతగలడంతో రోడ్డు వెడల్పు పనులు పెండింగ్‌లో పడిన విషయం తెలిసిందే. అసలే ఈ చౌరస్తా ముచ్చటగా కుల్సుంపురా,మంగళ్‌హాట్,షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉంది. ఈ చౌరస్తాకు అటు పేట్లబుర్జు-చార్మినార్,బహదూర్‌పురాలనుంచి,ఇటు బైపాస్ రోడ్డునుంచి,జియాగూడ-టప్పాచబుత్రనుంచి,మంగళ్‌హాట్,జుమ్మెరాత్‌బజార్‌ల నుంచి నిత్యం భారీ,ద్విచక్రవాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఇలాంటి చౌరస్తాను పూర్తి స్థాయిలో వెడ ల్పు చేయడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తిస్థాయిలో తగిన దృష్టిని కేంద్రీకరించకపోవడంవల్లనే, ఈ చౌరస్తాలో ఏన్ని చర్యలు తీసుకున్న,ట్రాఫిక్ సమస్యలుమాత్రం వాహనాదారులకు తప్పడంలేదు. గత ఏడాది ఇదే చౌరస్తాను అప్పటి నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ రంగనాథ్ స్వయంగా ఈ చౌరస్తాను సందర్శించి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పలు నిర్ణయాలు తీసుకోగా, అప్పుడే స్థానిక ప్రజాప్రతినిధులనుంచి వత్తిడి రావడంతో, ఆయన వెనుతిరిగారు. అనతికాలంలోనే ఆయన విధులనుంచి బదిలీ అయ్యారు. అదేవిధంగా అప్పటి గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మికూడ ఇక్కడి చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు బైపాస్ రోడ్డులో ఆటోల పార్కింగ్‌ను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటుండగా,స్థానిక ప్రజా ప్రతినిధులు,నేతలు అడ్డుతగలడంతో,ఆమెకూడ చేసేది ఏమిలేక వెనుతిరిగారు. మొత్తానికి ఇక్కడి చౌరస్తాలో చోటుచేసుకుంటున్న ట్రాఫిక్ సమస్యలకు, రోడ్డు ప్రమాదాలకు "తిలా పాపం-తలా పిడికెడు" అనే చందంగా మారింది. ఈ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు,రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట పడాలంటే, ఈ చౌరస్తాలో రోడ్డు విస్తరణను పూర్తి స్థాయిలో చేపట్టాలి. రోడ్డుకు కాస్త దూరంలో ఆటోలను నిలిపేందుకు తగిన పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు స్థానిక ట్రాఫిక్ పోలీసులు తగినచొరవతీసుకోవాలని,స్థానికులు,వాహనాదారులు కోరుతున్నారు.

# మనుషులు-ప్రకృతి మధ్య అనుబంధం - వృక్ష రక్షా బందన్

- సకల జీవకోటికి వృక్షాలే ఆక్సిజన్ అందిస్తాయి - ప్రకృతిని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది - ప్రిన్సిపల్ డాక్టర్ స్నేహలత





హైదరాబాద్, మేజర్ న్యూస్:అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండగ. జీవితాంతం ఒకరికొకరు రక్షణగా ఉండాలనే నమ్మకంతో అన్నలకు చెల్లెళ్లు, తమ్ముళ్లకు అక్కలు చేతికి రక్షాబంధనలు కడతారు. అయితే కేవలం రక్త సంబంధీకులే కాకుండా ప్రకృతి నుంచి కూడా రక్షణ ఉండాలనే సదుద్దేశంతో బుధవారం టీజీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు విద్యార్థులతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. బాలికలు చెట్లకు మొక్కలకు రాఖి కట్టి ప్రకృతి రక్షించాలనే సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా చెట్లను రక్షించాలని నినాదాలను చేసారు చార్ట్ లను ప్లాకార్డులను ప్రదర్శించి అందరినీ అబ్బురపరిచారు. మనుషులు ప్రకృతి మధ్య అనుబంధం ప్రకృతిని కూడా రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బాలికలు ఒక గేయాన్ని పాడి అలరించారు. కోట్లాది జీవరాశులకు ప్రాణవాయువును ఇచ్చే వృక్షాలకు రాఖీలు కట్టి వాటిని కూడా రక్షించాలని కోరారు. అనంతరం కళాశాల ఉపాధ్యాయ బృందం, బాలికలు పెద్ద, చిన్న వృక్షాలకు రాఖీలు కట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్నేహలత మాట్లాడుతూ...సకల జీవకోటికి వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని , ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మానవాళికి, ప్రకృతికి మధ్య కూడా అనుబంధం మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి స్నేహలత, బొటనీ డిపార్ట్మెంట్ హెడ్ డా ఎం. విజయలక్ష్మి , వైజయంతి , డాక్టర్ శివకుమారి,అథ్లెటిక్స్ కోచ్ బిక్షపతి యాదవ్,హ్యాండ్ బాల్ కోచ్ పద్మిని గుప్త అధ్యాపకులు విద్యార్థి బృందం తదితరులు పాల్గొన్నారు.